వేమా యల్లయ్య సేవలు మరువలేనివి

● జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి

చీమకుర్తి: సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వేమా యల్లయ్య చీమకుర్తి మండలంలో చేసిన సేవలు మరువలేనివని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. యల్లయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం చీమకుర్తి తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలోని వేమా యల్లయ్య మెమోరియల్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యల్లయ్య కుమారుడు, చీమకుర్తి జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ చీమకుర్తి మండలంలో తహసీల్దార్ కార్యాలయం, రామతీర్థంలోని పశువుల క్షేత్రం, ప్రభుత్వాస్పత్రి, ప్రభుత్వ జూనియర్ కాలేజీతో పాటు గాంధీనగర్, నెహ్రూనగర్, వీవర్స్‌కాలనీలోని పేదలకు ఇళ్ల స్థలాలు వంటి పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించిన మహనీయుడు వేమా యల్లయ్య అని కొనియాడారు. ఎమ్మెల్యేగానే కాకుండా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా కూడా పనిచేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత యల్లయ్యకు దక్కుతుందని కొనియాడారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికలకు, స్థానిక నాయకులకు ఏర్పాటు చేసిన అల్పాహారంను బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా అందించారు. వైఎస్సార్ సీపీ చీమకుర్తి పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డి, డాక్టర్ బీ జవహర్, మన్నం శ్రీధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నలమల మాణిక్యం, సర్పంచ్ పుల్లగూర రమణమ్మ, కౌన్సిలర్లు బీమన వెంకట్రావు, పాటిబండ్ల గంగయ్య, ఏ రామబ్రహ్మం, గంగిరెడ్డి సుందరరామిరెడ్డి, తప్పెట బాబూరావు, గోపురపు రాజ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ జ్యేష్ఠ శ్రీనివాసరావు, దాసరి లక్ష్మీనారాయణ, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, పాలడుగు సుబ్బారావు, బడే అయ్యపరెడ్డి, పేరం శ్రీనివాసరావు, షేక్ ఖాదర్‌బాషా, యర్రగుంట్ల వసంతరావు, పోకూరి రామకృష్ణారెడ్డి, పాటిబండ్ల రాజసులోచన, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



యల్లయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి, నాయకులు

క్లుప్తంగా

ఫీల్డ్ అసిస్టెంట్ల ఫిర్యాదుపై విచారణ

మద్దిపాడు: ఏపీవో, టీఏ, ఈసీలు తమను అనరాని మాటలు అంటూ మానసికంగా హింసిస్తున్నారని డ్వామా పీడీ శీనారెడ్డికి ఫీల్డ్ అసిస్టెంట్లు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో శుక్రవారం ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ జిల్లా విజిలెన్స్ అధికారి పాలేటి వెంకటస్వామి మద్దిపాడు ఏపీవో కార్యాలయంలో విచారణ నిర్వహించారు. ఆయన ప్రతి ఎఫ్ఏను విచారించి వారి వద్ద స్టేట్‌మెంట్లు రికార్డు చేశారు. టెక్నికల్ అసిస్టెంట్ బాలకోటయ్యను విచారించారు. ఏపీవో వాక్యావతి, ఈసీ కిషోర్‌లు తమకు ఆరోగ్యం బాగాలేదని సెలవు పెట్టిన నేపథ్యంలో వారిద్దరినీ మరో రోజు విచారించి స్టేట్‌మెంట్లు తీసుకుని తదుపరి చర్యల నిమిత్తం డ్వామా పీడీకి నివేదిక సమర్పించనున్నట్లు డీవీవో తెలిపారు.

బాలల హక్కుల పరిరక్షణలో భాగస్వాములు కావాలి



కార్యక్రమంలో పాల్గొన్న డైట్ కాలేజీ విద్యార్థులు

చీమకుర్తి: బాలల హక్కుల పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పార స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఎం.ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం సంతనూతలపాడు మండలం మైనంపాడులోని ప్రభుత్వ డైట్ కాలేజీలో స్థానిక విద్యార్థులకు బాలల హక్కులు, రక్షణపై అవగాహన కల్పించారు. పాఠశాలల్లో బాలల సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. వాటి ద్వారా విద్యార్థుల హక్కులకు కలిగే ప్రయోజనాలను వివరించారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

చీమకుర్తి: ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చీమకుర్తి మండల అభివృద్ధి అధికారి కే సీతారామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రామచంద్రాపురం, పీ నాయుడుపాలెం గ్రామాల్లో రెండేసి చొప్పున వలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. పిడతలపూడి, గోనుగుంట, మంచికలపాడు, తొర్రగుడిపాడు, ఆర్ఎల్ పురం గ్రామాల్లో ఒక్కొక్కటి చొప్పున ఖాళీలు ఉన్నాయని వెల్లడించారు. అర్హత కలిగిన వారు ఈ నెల 27 నుంచి 30వ తేదీలోపు చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 1న ఇంటర్వ్యూలు నిర్వహించి 3న నియామకపత్రాలు అందిస్తారని తెలిపారు.

వృద్ధాశ్రమానికి రూ.లక్ష విరాళం

కొత్తపట్నం: మండలంలోని మోటుమాల గ్రామంలో ఉన్న శ్రీ రమణీ మహర్షి వృద్ధాశ్రమ నూతన భవన నిర్మాణానికి స్నేహ సేవిక సమితి ఫౌండేషన్ వారు రూ.లక్ష విరాళం, రూ.10 వేల విలువైన నిత్యావసరాలు పంపిణీ చేశారు. స్నేహ సేవిక సమితి సభ్యులు శుక్రవారం వృద్ధాశ్రమానికి చేరుకుని వృద్ధులు, వికలాంగులను పరామర్శించారు. వారికి అందుతున్న సేవలు, ఆహారం, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో అధిక సంఖ్యలో వృద్ధులు ఉండటంతో గదులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన స్నేహ సేవిక సమితి సభ్యులు గదుల నిర్మాణం నిమిత్తం విరాళం అందజేసినట్లు ఫౌండేషన్ అధ్యక్షురాలు శిద్దా లక్ష్మీపద్మావతి తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ బి.జ్యోతి, ఉపాధ్యక్షురాలు బి.రాజేశ్వరి, నల్లూరి అరుణ, జి.రమా, చాపల విజయ, స్నేహ సేవిక సమితి టీం పాల్గొన్నారు.



వృద్ధాశ్రమంలో స్నేహ సేవిక సమితి సభ్యులు

వీధులను పరిశుభ్రం చేయండి

గమ్మళ్లపాలెం (కొత్తపట్నం): మండలంలోని పంచాయతీల్లో వీధులను పరిశుభ్రం చేసి చెత్తాచెదారాన్ని చెత్త సంపద తయారీ కేంద్రానికి తరలించాలని ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత కోరారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా శుక్రవారం గమళ్లపాలెం పంచాయతీలో వీధులను పరిశీలించారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తడి, పొడి చెత్తను ఇంటి నుంచి వేరు చేసి చెత్త సంపద తయారీ కేంద్రానికి తరలించాలన్నారు. ఇంటి నుంచి రెండు బుట్టల్లో తడి చెత్త, పొడి చెత్త తీసుకొచ్చే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. చెత్త రిక్షాలో కూడా సంబంధిత డబ్బాలలోనే చెత్త వేయాలని, వాటిని చెత్త సంపద తయారీ కేంద్రానికి తరలించి తడి, పొడి చెత్తతో వర్మీకంపోస్ట్ ఎరువులు తయారు చేయాలని వివరించారు. పొడి చెత్తలో ఉన్న ప్లాస్టిక్ సీసాలు, లెదర్, గృహాలకు సంబంధించిన నిరుపయోగ పరికరాలను వేరు చేసి సంబంధిత బాక్సుల్లో వేయాలని సూచించారు. వర్మీకంపోస్టు తొట్టెను పరిశీలించి వర్మీకంపోస్టు తయారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. చెత్త సంపద తయారీ కేంద్రం చుట్టూ ఫెన్సింగ్, గ్రీన్ మాట్ వేయాలని ఆదేశించారు. క్లాప్‌మిత్రలకు తడి, పొడి చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ సచివాలయం తనిఖీ నిమిత్తం ఎస్‌డీజీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందిను ఆదేశించారు. కార్యక్రమంలో మండల విస్తరణాధికారి ఏ బాలచెన్నయ్య, సర్పంచ్ బలగాని రమణమ్మ, గ్రామస్తులు బలగాని నారాయణ, పంచాయతీ కార్యదర్శి బాలాజీనాథ్, ఆశా వర్కర్లు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



గమళ్లపాలెం ఎస్‌డబ్ల్యూపీసీలో వర్మీకంపోస్టు ఎరువును పరిశీలిస్తున్న ఎంపీడీవో సుజాత

గాలికుంటు వ్యాధికి టీకాలు

మద్దిపాడు: మండలంలోని పశువులకు నెలరోజుల పాటు గాలికుంటు వ్యాధికి టీకాలు వేయనున్నట్లు పశుసంవర్ధకశాఖ మద్దిపాడు ఏడీ రామారావు తెలిపారు. జాతీయ గాలికుంటు నివారణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25వ తేదీ నుంచి ఏప్రిల్ 24వ తేదీ వరకూ మండలంలోని ప్రతి గ్రామంలో పర్యటించి టీకాలు వేయనున్నట్లు చెప్పారు. మండలంలో సిబ్బందిని రెండు టీములుగా విభజించి 25, 27 తేదీల్లో మద్దిపాడు దొడ్డవరప్పాడు, 28వ తేదీ వెల్లంపల్లి, ఏడుగుండ్లపాడు, 29న కొలచనకోట, సీతరాంపురం, 31న నందిపాడు, ఏప్రిల్ 3 నుంచి 7వ తేదీ వరకూ రెండుటీములు దొడ్డవరంలో టీకాలు వేస్తాయని తెలిపారు. 8 నుంచి 11వ తేదీ వరకూ ఇనమనమెళ్లూరులో, 12న మల్లవరం, 13, 14, 15 తేదీల్లో నాగన్నపాలెం, రాచవారిపాలెం, లింగంగుంట, 17 నుంచి 19వ తేదీ వరకూ ఘుడియపూడి, గార్లపాడు, పెదకొత్తపల్లి, 20 నుంచి 22వ తేదీ వరకూ అన్నంగి, బూరేపల్లి, 24న గుండ్లాపల్లి గ్రామంలో టీములు పర్యటించి టీకాలు వేయనున్నట్లు ఏడీ వివరించారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

వైఎస్సార్ సీపీ కార్యకర్తకు చీఫ్ విప్ నివాళి

నాగులుప్పలపాడు: మండలంలోని మద్దిరాలపాడుకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త పాలడుగు వెంకట్రావు ఇటీవల మృతిచెందడంతో ప్రభుత్వ చీఫ్ విప్, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కోరుముట్ల శ్రీనివాసులు శుక్రవారం రాత్రి గ్రామానికి చేరుకుని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఎన్నారై దంపతులు పాలడుగు రాజీవ్, మౌనికలు చీఫ్ విప్కు ఘనంగా స్వాగతం పలికారు. అసెంబ్లీ సమావేశాలు ముగించుకుని రైల్వేకోడూరు వెళ్తూ మార్గం మధ్యలో మద్దిరాలపాడు చేరుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భోజనం చేసిన అనంతరం కడపకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో పాలడుగు సందీప్, మండవ లక్ష్మీనారాయణ, పునాటి మల్లికార్జున, కాట అబ్బాయి, జమండ్లమూడి శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.



వెంకట్రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చీఫ్ విప్ కోరుముట్ల శ్రీనివాసులు

క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం



మద్దిపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

మద్దిపాడు: క్షయవ్యాధిని 2025 నాటికి పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పీహెచ్‌సీ డాక్టర్ ఆనందమోహన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా వైద్యసిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2025వ సంవత్సరం నాటికి క్షయ వ్యాధి నిర్మూలనకు నడుము బిగించిందని, ప్రధాన మంత్రి టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వమే ఉచితంగా మందులు పంపిణీ చేస్తోందని తెలిపారు అనంతరం వైద్యశాఖ సిబ్బంది మద్దిపాడు గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ క్షయవ్యాధిని నిర్మూలిద్దామంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ జగదీష్, జూనియర్ డాక్టర్లు, విలేజ్ హెల్త్ క్లినిక్ సీహెచ్‌వోలు, మద్దిపాడు టీబీ యూనిట్ అధికారి చంద్రమౌళి, సీహెచ్‌వో లలితమ్మ, పీహెచ్ఎన్ రజితకుమారి, ఎంపీహెచ్‌వో వెంకారెడ్డి, సూపర్‌వైజర్లు బాలకోటయ్య, నాగేశ్వరరావు, భవ్య ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఉత్తమ డాక్టర్‌గా ఎంపికైన మానసకు అభినందనలు



అవార్డు అందుకుంటున్న డాక్టర్ మానస

మద్దిపాడు: ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ఉత్తమ డాక్టర్‌గా మద్దిపాడు పీహెచ్‌సీ డాక్టర్ మానస ఎంపికయ్యారు. మండల పరిధిలో అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించడం, వ్యాధినిర్ధారణ అయిన తర్వాత వారికి చికిత్సను పూర్తికాలం పర్యవేక్షిస్తూ నయమయ్యే విధంగా చర్యలు తీసుకోవడం, క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టిన క్రమంలో డాక్టర్ మానసను ఉత్తమ డాక్టర్‌గా ఎంపిక చేశారు. ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో స్టేట్ ఎన్ఆర్‌హెచ్ఎం కన్సల్టెంట్ డాక్టర్ నీరద చేతుల మీదుగా జిల్లా క్షయవ్యాధి, ఎయిడ్స్, లెప్రసీ నివారణ అధికారి రమేష్‌లు డాక్టర్ మానసకు జిల్లా ఉత్తమ వైద్యాధికారిగా అవార్డు అందించారు. ఆమెను మద్దిపాడు పీహెచ్‌సీ సిబ్బంది అభినందించారు.

పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

● మేయర్ గంగాడ సుజాత

ఒంగోలు టౌన్: కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన ఆస్తి, నీటి పన్నులను వడ్డీ లేకుండా మార్చి 31వ తేదీలోపు చెల్లించాలని మేయర్ గంగాడ సుజాత కోరారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయం నుంచి ట్రంక్ రోడ్డు మీదుగా కర్నూల్ రోడ్డు వరకు పన్నులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మేయర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కరోనా కారణంగా గత మూడు సంవత్సరాలుగా ప్రజలు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మొండి బకాయిలను మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం సకాలంలో పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ వీరాంజనేయులు, కార్పొరేటర్లు తాడి కృష్ణలత, బేతంశెట్టి శైలజ, కండే స్వాతి, గోలి లక్ష్మీకోటేశ్వరమ్మ, ఆదిపూడి గిరిజ శంకర్ శాండిల్య, గోపిరెడ్డి గోపాల్‌రెడ్డి, చింతపల్లి గోపి, బెంగళూరు నరసయ్య, పసుపులేటి శ్రీను, మెప్మా సిబ్బంది, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్లు, అధికారులు

ముస్లింలకు రంజాన్ మాస శుభాకాంక్షలు

● వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి



ఒంగోలు: సమాజ హితకాంక్షతో మానవాళికి సమతను, మమతను పంచేదే పవిత్ర రంజాన్ నెల అని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దివ్య ఖురాన్ అవతరించిన మాసంగా పవిత్రత చూపుతూ సందేశాలను ఆచరణాత్మకంగా చేసి చూపడమే ఈ నెల ప్రత్యేకత అని అన్నారు. షవ్వాల్ నుంచి ఈదుల్ ఫితర్ వరకు ముస్లింలు ఆచరించే ప్రతి కార్యక్రమంలో మానవాళి శ్రేయస్సు, సమాజ హితం దాగి ఉంటుందన్నారు. ఇలాంటి పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్న ముస్లింలకు హృదయపూర్వకంగా రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు జంకె వెంకటరెడ్డి పేర్కొన్నారు.

యువకుడిపై హిజ్రాల దాడి

ఒంగోలు టౌన్: అకారణంగా హిజ్రాలు తన మీద దాడి చేసి కొట్టారని నగరంలోని లంబాడిడొంకకు చెందిన షేక్ నాయబ్ రసూల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ వివరాల ప్రకారం.. నాయబ్ రసూల్ టీ తాగుదామని శుక్రవారం మధ్యాహ్నం తన మోటారు బైకుపై కొత్త కూరగాయల మార్కెట్‌కు బయలుదేరాడు. మార్గం మధ్యలో వంటకాలనీ వద్దకు రాగానే కొంతమంది హిజ్రాలు ఘర్షణ పడుతున్నారు. రోడ్డు పక్కన బైకు ఆపి చూస్తున్న నాయబ్ రసూల్ వద్దకు వచ్చిన కొందరు హిజ్రాలు అకారణంగా దూషిస్తూ గొడవకు దిగారు. కర్రలు, ఇనుప రాడ్డుతో కొట్టారు. గాయపడిన రసూల్.. వారి నుంచి తప్పించుకుని చికిత్స నిమిత్తం రిమ్స్‌కు చేరాడు. వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేస్తున్నారు.

జగనన్న కాలనీల్లో గృహాలు పూర్తి చేయండి

ఒంగోలు రూరల్: జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ఒంగోలు మండల స్పెషల్ ఆఫీసర్, నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు కోరారు. ఒంగోలు మండలం గుండాయపాలెం గ్రామంలో జగనన్న లే అవుట్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. కొన్ని స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలకు నిర్వహించిన పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. లబ్ధిదారుల విన్నపం మేరకు ప్రభుత్వం సూచించిన ఆప్షన్-3 ప్రకారం గృహ నిర్మాణాలకు ముందుకొచ్చిన కాంట్రాక్టర్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ నాణ్యతలో లోపాలు లేకుండా చూడాల్సిన బాధ్యత హౌసింగ్ డిపార్టుమెంట్ అధికారులపై ఉందన్నారు. అనంతరం సచివాలయ ప్రాంగణంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.

పూడికతీత పనులను పర్యవేక్షించిన కమిషనర్...

ఒంగోలు: నగరంలో పారిశుధ్య పనులను నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు శుక్రవారం పర్యవేక్షించారు. స్థానిక బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ ఎదురుగా గల కాలువలో పూడికతీత పనులను పరిశీలించారు.



ఒంగోలు నిర్మలనగర్‌లోని సీతారామస్వామి ఆలయంలో వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డ్యాన్స్ చేస్తున్న యువతీ యువకులు